# Facts, Figures and Response
to
# HIV/AIDS
in
# ANDHRA PRADESH

# ఆంధ్రప్రదేశ్‌లో
# హెచ్.ఐ.వి./ఎయిడ్స్
వాస్తవాలు, వివరాలు, ప్రతిస్పందన

# Table of Contents


Message ..... 3
Preface ..... 4
HIV/AIDS in Andhra Pradesh ..... 5
How Widespread is HIV/AIDS in Andhra Pradesh? ..... 6
High-risk Behaviour and Bridge Groups ..... 11
Knowledge and Prevention ..... 12
Commercial Sex Work in Andhra Pradesh ..... 13
Casual Partners ..... 15
Sexually Transmitted Diseases ..... 16
Testing and Counseling ..... 17
Testing and Treatment ..... 18
APSACS: Working to Prevent HIV ..... 19
APSACS: The AASHA Campaign ..... 20
Targeted Interventions ..... 21
Partners in Prevention ..... 22

సందేశం ..... 3
ప్రస్థావన ..... 4
ఆంధ్రప్రదేశ్‌లో హెచ్.ఐ.వి./ఎయిడ్స్ ..... 5
ఆంధ్రప్రదేశ్‌లో హెచ్.ఐ.వి./ఎయిడ్స్ వ్యాప్తి ఎలా ఉంది ..... 6
అతి ప్రమాదకర ప్రవర్తన, వ్యాపింపచేసే సమూహాలు ..... 11
అవగాహన, నివారణ ..... 12
ఆంధ్ర ప్రదేశ్‌లో వ్యభిచార వృత్తి ..... 13
తాత్కాలిక భాగస్వాములు ..... 15
లైంగికంగా వ్యాపించే వ్యాధులు ..... 16
పరీక్ష, కౌన్సెలింగ్ ..... 17
పరీక్ష, చికిత్స ..... 18
ఎ.పి.ఎస్.ఎ.సి.ఎస్ ః హెచ్.ఐ.వి. నివారణకు కృషి ..... 19
ఎ.పి.ఎస్.ఎ.సి.ఎస్. ః ఆశ ప్రచార కార్యక్రమం ..... 20
నిర్దిష్ట  లక్ష్యంతో కూడిన చర్యలు ..... 21
నివారణ కృషిలో భాగస్వాములు ..... 22




HIV-AIDS Andhra-05.pmd 2 4/1/2006, 6:27 PM

**Dr.Y.S. RAJASEKHARA REDDY**



**CHIEF MINISTER**
ANDHRA PRADESH

HYDERABAD

25.11.2005

## MESSAGE

HIV/AIDS presents a real, ever-present threat to the population of India and Andhra Pradesh. The disease, for which there is no cure, does not discriminate among its victims. We are all vulnerable to this menace. Spouses may unknowingly be infected by their partner, newly-born may be infected during pregnancy and breastfeeding. Patients may receive it during blood transfusions.

For that reason, Andhra Pradesh has addressed the disease on all fronts. Since many HIV/AIDS victims are unsuspecting, information on the reality of the disease and the dispelling of myths surrounding it are essential. Treatment of those infected is urgently needed, so that they may lead normal lives, and the state has responded. Myths surrounding the disease lead to the stigmatization of its victims. We must continue to fight the injustices that result.

I welcome the publication of this chartbook and its efforts to bring needed information on HIV/AIDS in Andhra Pradesh to those who are engaged in the fight against it. It is a useful and much needed tool. I congratulate the organizations involved in its publication. I encourage them to continue their valuable information activities in other states also.

Together, we can defeat this dreaded disease.

**(Y. S. RAJASEKHARA REDDY)**

**డా॥ వై.యస్. రాజశేఖర రెడ్డి**



**ముఖ్యమంత్రి**
**ఆంధ్రప్రదేశ్**

హైదరాబాదు

25.11.2005

## సందేశం

[illegible]

[illegible]

[illegible]

[illegible]

(వై.యస్. రాజశేఖర రెడ్డి)



HIV-AIDS Andhra-05.pmd 3 4/1/2006, 6:28 PM

# PREFACE

# ప్రస్తావన

HIV/AIDS poses a serious, unprecedented, health threat to the population of Andhra Pradesh. This chartbook is intended to inform a wide audience on the situation of HIV/AIDS in Andhra Pradesh and the state's response to it. It presents the latest information on HIV/AIDS in the state in a clear and concise manner for as wide an audience as possible.

Andhra Pradesh is considered one of India's high prevalence HIV/AIDS states and has responded to the disease with a wide-ranging programme consisting of information and education, targeted interventions, testing for HIV infection, treatment and many others.

This bilingual chartbook has been produced jointly by the Population Foundation of India, New Delhi, the Andhra Pradesh State AIDS Control Society, Hyderabad, and the Population Reference Bureau, Washington, DC. Information is a key component in preventing HIV and we sincerely hope that this publication will play a valuable role in this effort.

December 2005

A.R. Nanda
Executive Director
Population Foundation of India

ఆంధ్రప్రదేశ్‌లో హెచ్‌ఐవి/ఎయిడ్స్ సమస్య తీవ్రతరమై ముందెన్నడూ లేని విధంగా ప్రజలను కలవరపరుస్తున్నది.  ప్రస్తుత హెచ్‌ఐవి/ఎయిడ్స్ పరిస్థితి, దానికై రాష్ట్ర ప్రతిస్పందన ప్రజలకు తెలియజేసే ఉద్ధేశ్యంతో ఈ పుస్తకం తయారు చేయబడినది. దీనిలో రాష్ట్రంలోని హెచ్‌ఐవి/ఎయిడ్స్‌కు సంబంధించిన సమాచారం విపులంగా, క్లుప్తంగా మరియు సాధారణ ప్రజానికానికి అర్ధమయ్యేరీతిలో పొందుపరచబడింది.

దేశంలో హెచ్‌ఐవి/ఎయిడ్స్ తీవ్రంగా ఉన్నదని గుర్తించబడిన రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటి.  ప్రతిస్పందనగా రాష్ట్రంలో అనేక ఐ.ఇ.సి. కార్యక్రమాలు, నిర్ణీత లక్ష్యంతో కూడిన చర్యలు, కౌన్సెలింగ్ మరియు పరీక్షా సేవలు, చికిత్స మరెన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.

రెండు భాషలలో ముద్రించబడిన ఈ చార్టు పుస్తకం పాపులేషన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా, న్యూ ఢిల్లీ, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, హైదరాబాదు, పాపులేషన్ రిఫరెన్స్ బ్యూరో, వాషింగ్టన్ డిసి వారు కలిసి రూపొందించారు.  హెచ్‌ఐవి/ఎయిడ్స్ నివారణలో సమాచారం అందించడ ముఖ్యాంశంగా పరిగణింపబడినందువల్ల ఈ ప్రయత్నం ఉపయోగకరమైనదిగా మేము భావిస్తున్నాము.

డిసెంబర్ 2005

ఎ.ఆర్. నందా
ఎక్జిక్యూటివ్ డైరెక్టర్
పాపులేషన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా



HIV-AIDS Andhra-05.pmd 4 4/1/2006, 6:28 PM

With 76.2 million people as of the 2001 Census, Andhra Pradesh is India's fifth most populous state. It is also considered one of the country's six high HIV/AIDS-prevalence states. The others are neighboring Karnataka, Maharashstra, and Tamil Nadu, along with Manipur and Nagaland.

According to the 2001 Census, 27.3 percent of the state's population lives in urban areas and 60.5 percent of the population, ages 7 and higher, is literate.

The annual *sentinel site surveillance programme* is the main source of data regarding the level of HIV infection in the state. The state's series of HIV *Risk Behaviour Surveillance Surveys* (BSS) are also an important source of information on the factors affecting the spread of the disease and are a basis for assessing the impact of prevention programmes.




Districts having a prevalence of 1 percent or more among antenatal care clinic attendees, 2005

ప్రసూతి పూర్వ సంరక్షణా సేవలందించే క్లినిక్‌లకు హాజరవుతున్నవారిలో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ శాతం మందికి వ్యాధి ఉన్న జిల్లాలు, 2005

*APSACS*

**Out of 5.1 million estimated cases of HIV/AIDS in India about 10 percent are in Andhra Pradesh. (NACO)**

భారతదేశంలో హెచ్.ఐ.వి./ఎయిడ్స్ ఉన్నట్లు అంచనా వేయబడినవారి సంఖ్య 5.1 మిలియన్లు. కాగా అందులో 10 శాతం మంది ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నారు.

ఆంధ్రప్రదేశ్, 2001 జనాభా లెక్కల ప్రకారం 76.2 మిలియన్ల జనాభాతో భారతదేశంలో ఐదవ అత్యధిక జనాభా కలిగిన రాష్ట్రంగా ఉంది. హెచ్.ఐ.వి./ఎయిడ్స్ ఎక్కువగా ఉన్న ఆరు రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ కూడా ఒకటి. మిగతా ఐదు రాష్ట్రాలు: మణిపూర్, నాగాలాండ్‌లతో పాటు ఇరుగుపొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు.

2001 జనాభా లెక్కల ప్రకారం మన రాష్ట్రజనాభాలో 27.3 శాతం మంది పట్టణ ప్రాంతాలలో నివసిస్తున్నారు. ఏడేళ్లు, అంతకు మించిన వయసున్నవారిలో 60.5 శాతం మంది అక్షరాస్యులు.

రాష్ట్రంలో హెచ్.ఐ.వి. ఇన్ఫెక్షన్ స్థాయికి సంబంధించిన గణాంక వివరాలు ప్రధానంగా వార్షిక సెంటినల్ సైట్ సర్వేలెన్స్ ప్రోగ్రాం (నిర్దిష్ట ప్రాంతాలలో నిఘా కార్యక్రమం) ద్వారా లభిస్తున్నాయి. వ్యాధి వ్యాప్తిపై ప్రభావం చూపుతున్న అంశాలకు సంబంధించిన సమాచారాన్ని అందించడంలో రాష్ట్రం తరచుగా నిర్వహిస్తున్న హెచ్.ఐ.వి. రిస్క్ బిహేవియర్ సర్వేలెన్స్ సర్వేస్ (హెచ్.ఐ.వి. ప్రమాదం ఉండే ప్రవర్తనలపై నిఘా పరిశీలనలు బి.ఎస్.ఎస్.) ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. వ్యాధి నివారణా కార్యక్రమాల ప్రభావాన్ని అంచనా వేసేందుకు కూడా అవి ఉపయోగపడుతున్నాయి.

# How Widespread is HIV/AIDS in Andhra Pradesh?

# ఆంధ్రప్రదేశ్‌లో హెచ్.ఐ.వి./ఎయిడ్స్ వ్యాప్తి ఎలా ఉంది?

Since India lacks complete reporting on deaths and the occurrence of serious diseases, the extent of HIV infection in the country is monitored through the sentinel site surveillance programme. Surveillance is carried out annually by the Andhra Pradesh State AIDS Control Society (APSACS), which tests for infection at designated sentinel sites following the methods prescribed by the NACO.

Testing for infection is conducted among populations at higher risk of HIV, represented by patients at sexually transmitted disease (STD) clinics; commercial sex workers (CSWs); and men who have sex with men (MSM). Populations at lower risk are represented by women attending antenatal clinics (ANCs). Pregnant women attending antenatal clinics are assumed to have the same risk of sexual transmission of HIV as any other sexually active general population group. There were 65 sentinel sites covering all 23 districts in 2005.

**Percent HIV-positive at Sentinel Sites in Andhra Pradesh, 2004 and 2005**

ఆంధ్రప్రదేశ్‌లోని నిఘా కేంద్రాలలో 2004, 2005 సంవత్సరాలలో హెచ్.ఐ.వి. పాజిటివ్ వ్యక్తుల శాతం

| | Number of Sites<br>కేంద్రాల సంఖ్య | Percent Positive 2004<br>పాజిటివ్ శాతం 2004 | Percent Positive 2005<br>పాజిటివ్ శాతం 2005 |
|---|---|---|---|
| Antenatal clinics (urban)<br>ఎ.ఎన్.సి. క్లినిక్‌లు (పట్టణ ప్రాంతాలు) | 23 | 2.0 | 2.0 |
| Antenatal clinics (rural)<br>ఎ.ఎన్.సి. క్లినిక్‌లు (గ్రామీణ ప్రాంతాలు) | 21 | 1.3 | 1.0 |
| Antenatal clinic (ages 15-24)<br>ఎ.ఎన్.సి. క్లినిక్‌లు (15-24 సంవత్సరాలు) | 1 | 1.5 | 1.8 |
| STD clinics<br>లైంగిక వ్యాధుల చికిత్సా కేంద్రాలు | 11 | 16.4 | 22.8 |
| Female sex workers<br>మహిళా సెక్స్ వర్కర్లు | 7 | 14.0 | 12.8 |
| MSM<br>ఎం.ఎస్.ఎం.లు | 1 | 16.0 | 6.5 |
| Tuberculosis site<br>క్షయ చికిత్స కేంద్రాలు | 1 | 11.0 | NA |
| Total<br>మొత్తం | 65 | - | - |

*APSACS*

భారతదేశంలో మరణాలకు, తీవ్రమైన వ్యాధులకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని నివేదించడం అనేది లోపించినందు వల్ల నిర్దిష్ట ప్రాంతాలలో నిఘా కార్యక్రమం ద్వారా దేశంలోని హెచ్.ఐ.వి. ఇన్ఫెక్షన్ పరిస్థితిని సమీక్షించడం జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంఘం ప్రతి సంవత్సరం నిర్దిష్ట ప్రాంతాలలో జాతీయ ఎయిడ్స్ నియంత్రణా సంస్థ (నాకో) నిర్దేశించిన పద్ధతులను పాటిస్తూ కొన్ని నిర్ణీత కేంద్రాలలో నిఘా కార్యక్రమం క్రింద హెచ్.ఐ.వి. ఇన్ఫెక్షన్ పరీక్షలు నిర్వహిస్తున్నది.

హెచ్.ఐ.వి. సోకే ప్రమాదం ఎక్కువగా ఉన్న వ్యక్తులను అంటే లైంగిక వ్యాధుల నివారణా కేంద్రాలలో చికిత్స పొందుతున్న రోగులు, సెక్స్ వర్కర్లు, స్వలింగ సంపర్కులు మొదలైన వారిని పరీక్షించడం జరుగుతోంది. ప్రసూతి పూర్వ చికిత్సా కేంద్రాలకు వచ్చే మహిళలను తక్కువ ప్రమాదం ఉన్న వారిగా పరిగణించడం జరుగుతోంది. ప్రసూతి పూర్వ చికిత్సా కేంద్రాలకు వచ్చే గర్భిణీ స్త్రీలకు సమాజంలోని మిగతా జనాభాకు లాగే లైంగికంగా హెచ్.ఐ.వి. వ్యాపించే ప్రమాదం ఉంటుందని భావించబడుతోంది. 2005 సంవత్సరంలో మొత్తం 23 జిల్లాలలో ఈ నిఘా కేంద్రాలు 65 వరకు ఉన్నాయి.



HIV-AIDS Andhra-05.pmd 6 4/1/2006, 6:28 PM

An important group to look at when assessing the severity of the HIV epidemic is STD patients. When 5 percent of more of a group at high-risk for contracting HIV (such as STD patients) test positive, the state in which the group is located is considered to have a *medium prevalence* HIV epidemic. While HIV prevalence among STD patients in Andhra Pradesh has been well above 5 percent for the past several years, the five-year trend on sentinel site data suggest declining prevalence among this group.

And, when 1 percent or more of the low-risk group—women attending antenatal clinics—also test positive for HIV, the state is considered to have a *high prevalence* HIV epidemic. It is assumed that the great majority of pregnant women do not engage in risky sexual behaviour, HIV infection in this group indicates that HIV has spread into the general population. Over the last seven years sentinel surveillance data in Andhra Pradesh shows that prevalence in this group has consistently remained greater than 1 percent.

**Percent of STD Patients At Sentinel Sites Testing Positive for HIV Andhra Pradesh, 1998 - 2005**

ఆంధ్రప్రదేశ్‌లో 1998 నుంచి 2005 వరకు నిఘా స్థలాలలో లైంగిక వ్యాధిగ్రస్తుల్ని పరీక్షించినప్పుడు హెచ్.ఐ.వి. ఉన్నట్లు తేలిన వారి శాతం




*APSACS*

**Percent of Pregnant Women at ANC Sentinel Sites Testing Positive for HIV, Andhra Pradesh, 1998 - 2005**

ఆంధ్రప్రదేశ్‌లో 1998 నుంచి 2005 వరకు నిఘా స్థలాలలో ప్రసవ పూర్వ సంరక్షణ కేంద్రాలలో హెచ్.ఐ.వి. ఉన్నట్లు పరీక్షలలో తేలిన గర్భిణీ స్త్రీల శాతం




*APSACS*

ఎక్కువ ప్రమాదకర స్థితిలో ఉండే ఒక సమూహంలో 5 లేదా అంతకంటే ఎక్కువ శాతం మందికి (ఉదాహరణకి లైంగిక వ్యాధిగస్తులు) హెచ్.ఐ.వి. పరీక్షలో పాజిటివ్ అని తేలితే ఆ రాష్ట్రాన్ని హెచ్.ఐ.వి. తీవ్రత మధ్యస్థంగా ఉన్న రాష్ట్రంగా పరిగణిస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో గత కొన్ని సంవత్సరాలుగా లైంగిక వ్యాధిగ్రస్తులలో **5** శాతం కంటే ఎక్కువ మందికి హెచ్.ఐ.వి. సోకినట్లుగా తెలుస్తోంది. కాగా గత 5 సంవత్సరాలుగా నిఘా కేంద్రాల సమాచారం ప్రకారం ఈ సమూహంలో వ్యాధి వ్యాప్తి తగ్గుముఖం పట్టినట్టు తెలుస్తోంది.

తక్కువ ప్రమాదకర స్థితిలో ఉండే సమూహంలో అంటే ప్రసూతి పూర్వ చికిత్సా కేంద్రాలకు హాజరవుతున్న మహిళలలో ఒక శాతం లేదా అంతకంటే ఎక్కువ శాతం మందికి హెచ్.ఐ.వి. ఉన్నట్టు పరీక్షలలో తేలితే, ఆ రాష్ట్రాన్ని హెచ్.ఐ.వి. తీవ్రత అత్యధికంగా ఉన్న రాష్ట్రంగా పరిగణిస్తారు. గర్భిణీ స్త్రీలలో అత్యధికులు ప్రమాదకర లైంగిక ప్రవర్తనకు దూరంగా ఉంటారు అని భావించి, వారిలో హెచ్.ఐ.వి. వ్యాధి కనిపించిందంటే అక్కడ సాధారణ జనాభాలో కూడా హెచ్.ఐ.వి. వ్యాపించినట్టే. అయితే గత ఏడు సంవత్సరాలుగా వీరిలో హెచ్.ఐ.వి. వ్యాప్తి రేటు ఒక శాతం కంటే ఎక్కువగా నమోదవుతూ ఉన్నట్లు నిఘా కేంద్రాల సమాచారం తెలియజేస్తుంది.

Of the state's 23 districts, 19 have HIV prevalence of 1 percent of more among ANC women. This is further evidence that HIV is now infecting those in the general population. This movement of HIV out of high-risk groups and into low-risk groups requires continuously expanded efforts to inform and educate the public of the new threat of HIV. For the purpose of this report, district wise prevalence has been estimated using urban and rural data.

**HIV in the General Population: Percent of Women Attending Antenatal Clinics Who Tested Positive for HIV, Andhra Pradesh, 2005**

సాధారణ ప్రజలలో హెచ్.ఐ.వి.: ప్రసూతి పూర్వ సంరక్షణాకేంద్రాలకు హాజరయ్యే మహిళలలో హెచ్.ఐ.వి. సోకినట్టు తేలిన వారి శాతం, ఆంధ్రప్రదేశ్, 2005

| District | జిల్లా | Urban పట్టణ ప్రాంతం | Rural గ్రామీణ ప్రాంతం | Total మొత్తం |
|---|---|---|---|---|
| West Godavari | పశ్చిమ గోదావరి | 3.25 | 3.00 | 3.14 |
| Khammam | ఖమ్మం | 3.50 | 2.25 | 2.88 |
| Prakasam | ప్రకాశం | 2.50 | 3.25 | 2.88 |
| Guntur | గుంటూరు | 3.00 | 2.50 | 2.75 |
| East Godavari | తూర్పు గోదావరి | 2.75 | 2.25 | 2.50 |
| Hyderabad | హైదరాబాద్ | 2.00 | - | 2.00 |
| Nalgonda | నల్గొండ | 2.75 | 1.00 | 1.88 |
| Krishna | కృష్ణా | 2.00 | 1.50 | 1.75 |
| Rangareddy | రంగారెడ్డి | 1.75 | - | 1.75 |
| Nizamabad | నిజామాబాద్ | 0.75 | 2.50 | 1.63 |
| Vizianagaram | విజయనగరం | 2.00 | 1.25 | 1.63 |
| Warangal | వరంగల్ | 2.50 | 0.75 | 1.63 |
| Chittoor | చిత్తూరు | 1.25 | 2.00 | 1.60 |
| Visakhapatnam | విశాఖపట్టణం | 2.50 | 0.50 | 1.50 |
| Medak | మెదక్ | 2.00 | 0.72 | 1.48 |
| Karimnagar | కరీంనగర్ | 2.25 | 0.57 | 1.47 |
| Adilabad | ఆదిలాబాద్ | 1.75 | 1.00 | 1.38 |
| Anantapur | అనంతపూర్ | 1.75 | 1.00 | 1.38 |
| Nellore | నెల్లూరు | 1.50 | 0.75 | 1.13 |
| Srikakulam | శ్రీకాకుళం | 1.50 | 0.25 | 0.88 |
| Kurnool | కర్నూలు | 1.50 | 0.00 | 0.75 |
| Cuddapah | కడప | 0.75 | 0.50 | 0.63 |
| Mahbubnagar | మహబూబ్ నగర్ | 0.25 | 0.25 | 0.25 |

*APSACS*

రాష్ట్రంలోని మొత్తం 23 జిల్లాలకుగాను 19 జిల్లాలలో గర్భిణీ స్త్రీలలో ఒక శాతంలేదా అంతకంటే ఎక్కువ శాతం మందిలో హెచ్.ఐ.వి. ఉంది. సాధారణ జనాభా కూడా ఇప్పుడు హెచ్.ఐ.వి. బారిన పడుతున్న విషయాన్ని ఇది సూచిస్తోంది. ఎక్కువ ప్రమాదకర స్థితిలోని వ్యక్తులనుంచి తక్కువ ప్రమాదకర స్థితిలోని వ్యక్తులకు హెచ్.ఐ.వి. విస్తరిస్తున్న రీత్యా ఈ కొత్త ప్రమాదం గురించి ప్రజానీకానికి నిరంతరం విస్తృతంగా సమాచారాన్ని అందిస్తూ అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. ఈ నివేదిక కోసం పట్టణ, గ్రామీణ ప్రాంతాల గణాంకాలను వినియోగించి జిల్లాల వారిగా వ్యాధి వ్యాప్తిని అంచనా వేయడం జరిగింది.



HIV-AIDS Andhra-05.pmd 8 4/1/2006, 6:28 PM

The number of people found positive for HIV infection at Voluntary Counseling and Testing Centres (VCTCs) provides another indication of the level of HIV in the state. From April 2004 to March 2005, 15.5 percent of those tested statewide were found to be positive. The percentage varied from 5.6 in Mahbubnagar to 26.6 in Guntur. During the 12 month period 228,183 people were counseled and tested and 35,408 found positive.

Since HIV infection can be passed to an unborn child during pregnancy or during breastfeeding, it is critical that mothers be tested for the disease. Proper treatment can reduce the possibility of the child becoming infected. At Prevention of Parent to Child Transmission Centres (PPCTCs) from April 2004 to March 2005 HIV infection ranged from 4.5 percent in East Godavari to 0.4 percent in Medak. Out of 215,339 women tested, 4,060 were found to be positive during the period.

**Percent Testing Positive for HIV in Andhra Pradesh and at the Four VCTCs with the Highest and Lowest Prevalence April 2004 to March 2005**

ఆంధ్రప్రదేశ్‌లోని స్వచ్ఛంద కౌన్సెలింగ్, పరీక్షా కేంద్రాలలో (వి.సి.టి.సి.లు) ఏప్రిల్ 2004 నుంచి మార్చి 2005 వరకు నిర్వహించిన పరీక్షలలో 4 అత్యధిక మరియు 4 అతి తక్కువ స్థాయిలో హెచ్.ఐ.వి. సోకిన వారి శాతం గల కేంద్రాలు




APSACS

**Percent Testing Positive for HIV at the Four PPCTCs with the Highest and Lowest Prevalence Andhra Pradesh, April 2004 to March 2005**

ఆంధ్రప్రదేశ్‌లోని 4 తల్లిదండ్రులనుంచి పిల్లలకు హెచ్.ఐ.వి. వ్యాపించకుండా నిరోధించే కేంద్రాలలో (పి.పి.టి.సి.టి.లు) ఏప్రిల్ 2004 నుంచి మార్చి 2005 వరకు నిర్వహించిన పరీక్షలలో 4 అత్యధిక మరియు 4 అతి తక్కువ స్థాయిలో హెచ్.ఐ.వి. సోకిన వారి శాతం కల కేంద్రాలు




APSACS

స్వచ్ఛంద కౌన్సెలింగ్, పరీక్షా కేంద్రాలలో నిర్వహించే పరీక్షలలో హెచ్.ఐ.వి. ఇన్ఫెక్షన్ సోకినట్టు తెలుతున్న వ్యక్తుల సంఖ్య కూడా మన రాష్ట్రంలో హెచ్.ఐ.వి. స్థాయిని సూచిస్తోంది. ఏప్రిల్ 2004 నుండి మార్చి 2005 వరకు రాష్ట్ర వ్యాప్తంగా పరీక్షించబడిన వారిలో 15.5 శాతం మందికి హెచ్.ఐ.వి. ఉన్నట్టు తేలింది. అయితే ఇది విభిన్నరీతులలో మహబూబ్‌నగర్‌లో 5.6 శాతం నుంచి మొదలుకొని గుంటూరులో 26.6 శాతం వరకు ఉంది. ఈ పన్నెండు నెలల కాలంలో 228,183 మందిని కౌన్సెలింగ్ చేసి పరీక్షించగా అందులో 35,408 మందికి హెచ్.ఐ.వి. ఉన్నట్టు తేలింది.

పుట్టబోయే బిడ్డకు గర్భంలో ఉండగానే లేదా పుట్టాక తల్లి పాలు తాగే సమయంలో హెచ్.ఐ.వి. ఇన్ఫెక్షన్ సోకే అవకాశం ఉన్నందున ఈ వ్యాధి నిర్ధారణకు తల్లుల్ని పరీక్షించడం అత్యవసరం. సరైన చికిత్స తీసుకుంటే బిడ్డలకు వ్యాధి సోకే అవకాశం తగ్గుతుంది. ఏప్రిల్ 2004 నుంచి మార్చి 2005 వరకు తల్లిదండ్రులనుంచి పిల్లలకు వ్యాధి వ్యాపించకుండా నిరోధించే కేంద్రాలలో (పిపిటిసిటిలు), రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన పరీక్షలలో తూర్పుగోదావరిలో 4.5 శాతం మొదలుకొని మెదక్‌లో 0.4 శాతం వరకు ఉంది. ఈ పన్నెండు నెలల కాలంలో 215,339 మంది మహిళలని పరీక్షిస్తే 4,060 మంది మహిళలకు హెచ్.ఐ.వి. ఉన్నట్టు తెలిసింది.





HIV-AIDS Andhra-05.pmd 9 4/1/2006, 6:28 PM

# How Widespread is HIV/AIDS in Andhra Pradesh?

# ఆంధ్రప్రదేశ్‌లో హెచ్.ఐ.వి./ఎయిడ్స్ వ్యాప్తి ఎలా ఉంది?

Males who engage in high-risk behaviour are said to act as a "bridge" population who may transmit HIV to people without identified risk behaviour such as their wives. In Andhra Pradesh, one of the highest HIV prevalence groups was found to be wives of truck drivers who may be away from home for lengthy periods or auto/taxi drivers who have frequent contact many people. The relatively high rate among wives of agricultural workers also provides evidence that HIV has moved into the rural areas.

The fact that HIV infection is more likely to be found in women with lower education poses an additional challenge to HIV information and education programmes. Illiterate women at antenatal care clinics had the highest rate of infection at 2.2 percent in 2004-2005. This rate steadily declined with rising levels of education so that infection among graduate women and above was 1.4 percent. Nonetheless, it is notable that the infection rate was 1 percent or higher in all education groups, the rate that causes a state to be designated high HIV prevalent.

**Percent of Pregnant Women at ANC Sentinel Sites Testing Positive for HIV, by Occupation of Husband, Andhra Pradesh, 2004-2005**

ఆంధ్రప్రదేశ్‌లో 2004-2005 లో ప్రసూతి పూర్వ సంరక్షణా, నిఘా కేంద్రాలలో నిర్వహించిన పరీక్షలలో గర్భిణీ స్త్రీలలో హెచ్.ఐ.వి. ఉన్న వారి శాతం, వారి భర్తల వృత్తులను బట్టి




*APSACS*

**Percent of Pregnant Women at ANC Sentinel Sites Testing Positive for HIV, by Education, Andhra Pradesh, 2004-2005**

ఆంధ్రప్రదేశ్‌లో 2004-2005 లో ప్రసూతి పూర్వ సంరక్షణా, నిఘా కేంద్రాలలో నిర్వహించిన పరీక్షలలో గర్భిణీ స్త్రీలలో హెచ్.ఐ.వి. ఉన్న వారి శాతం, వారి చదువులను బట్టి




*APSACS*

హెచ్.ఐ.వి వ్యాపింపజేసే సమూహాలకు (బ్రిడ్జి పాపులేషన్) భర్తలు ఒక ఉదాహరణ. అతి ప్రమాదకర లైంగిక చర్యలకు పాల్పడే భర్తలు హెచ్.ఐ.వి.ని తమ భార్యలకు వ్యాపింపచేస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో ఈ విధంగా డ్రైవర్ల భార్యలుత ఎక్కువగా హెచ్.ఐ.వి. బారిన పడుతున్నారు. డ్రైవర్లు ఎక్కువ కాలం పాటు తమ ఇళ్లకు దూరంగా ఉండవలసి వస్తుంటుంది, అందువల్ల ఆటో, టాక్సీ డ్రైవర్లు తరచుగా ఇందుకు గురవుతుంటారు. అదే విధంగా వ్యవసాయ కూలీల భార్యలు గణనీయంగా హెచ్.ఐ.వి. బారిన పడడాన్నిబట్టి ఈ వ్యాధి గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరించినట్టు స్పష్టమవుతుంది.

అంతగా చదువుకోని మహిళలకు హెచ్.ఐ.వి. ఇన్ఫెక్షన్ ఎక్కువగా వచ్చే అవకాశముందన్న వాస్తవం హెచ్.ఐ.వి. సమాచార, చైతన్య కార్యక్రమాలకు అదనపు సవాలుగా మారింది. ప్రసూతి పూర్వ సంరక్షణా కేంద్రాలలో 2004వ సంవత్సరంలో నిరక్ష్యరాస్యులైన మహిళలలో 2.2 శాతంతో అత్యధిక హెచ్.ఐ.వి. ఇన్ఫెక్షన్ల రేటు నమోదైంది. ఈ రేటు మహిళల చదువు స్థాయి పెరుగుతున్నకొద్దీ తగ్గుతూపోయింది. పట్టభద్రులైన మహిళలలో ఈ రేటు 1.4 శాతంగా ఉంది. ఏది ఏమైనా అన్ని విద్యార్హత స్థాయిలను కలిపి ఈ రేటు ఒకటి కంటే ఎక్కువ శాతంగా ఉండడం వలన, రాష్ట్రంలో హెచ్.ఐ.వి. తీవ్రస్థాయి ఉన్నట్టు పరిగణించబడుతుంది.

Certain groups have a higher risk of contracting HIV than others. High-risk groups include CSWs, MSM, and injecting drug users (IDUs). Also at an increased risk of HIV are bridge populations such as truckers, migrant laborers, street children, construction workers and clients of sex workers. These groups are characterized as “bridges” to the general population because they are mobile and away from home for extended periods of time and may be more likely to visit sex workers, have multiple partners, or use IV drugs and share needles.

In 2002, APSACS carried out a mapping exercise to locate these groups in order to more effectively reach them with prevention, care, and treatment programmes. Additional studies of CSW and MSM populations were conducted in 2003 and 2004 by the AVAHAN programme of the Bill & Melinda Gates Foundation (BMGF). The table shows the concentration of high-risk and bridge populations across the state as drawn from these studies.

**Estimated High-risk and Bridge Groups by District, Andhra Pradesh**

ఆంధ్రప్రదేశ్‌లో జిల్లా వారీగా అతి ప్రమాదకర ప్రవర్తన మరియు వ్యాపింపజేసే సమూహాల అంచనాలు

| District | జిల్లా | 2003-2004 | | 2002 | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | CSWs సి.ఎస్.డబ్ల్యు | MSM ఎం.ఎస్.ఎం. | Truckers డ్రైవర్లు, క్లీనర్లు | Migrant Labourers వలస కూలీలు | Street Children వీధి బాలలు | Construction Workers భవన నిర్మాణ కార్మికులు | Mining & Quarry Workers గని, క్వారీ కార్మికులు |
| Adilabad | ఆదిలాబాద్ | 1,082 | 408 | 3,500 | 790 | 208 | 205 | 13,500 |
| Anantapur | అనంతపూర్ | 3,428 | 2,363 | 3,000 | 1,460 | 170 | 2,430 | - |
| Chittoor | చిత్తూరు | 6,116 | 2,297 | 3,800 | 3,115 | 401 | 2,685 | - |
| Cuddapah | కడప | 2,014 | 700 | 2,250 | 1,580 | 440 | 1,708 | 800 |
| East Godavari | తూర్పు గోదావరి | 7,238 | 1,603 | 8,850 | 1,913 | 397 | 723 | 500 |
| Guntur | గుంటూరు | 10,372 | 2,770 | 5,400 | 6,173 | 535 | 3,206 | 13,325 |
| Hyderabad | హైదరాబాద్ | 7,496 | 5,250 | 7,800 | 41,275 | 1,008 | 10,379 | - |
| Karimnagar | కరీంనగర్ | 2,470 | 1,644 | 1,900 | 4,940 | 369 | 2,532 | 10,000 |
| Khammam | ఖమ్మం | 2,597 | 1,230 | 4,070 | 2,460 | 185 | 2,050 | 7,400 |
| Krishna | కృష్ణా | 7,277 | 5,790 | 2,300 | 2,770 | 1,050 | 1,825 | 11,835 |
| Kurnool | కర్నూలు | 8,354 | 2,400 | 2,200 | 1,232 | 158 | 1,336 | 2,950 |
| Mahabubnagar | మహబూబ్ నగర్ | 540 | NA | 11,350 | 2,757 | 272 | 7,222 | 100 |
| Medak | మెదక్ | 1,270 | 380 | 3,775 | 2,842 | 346 | 1,939 | - |
| Nalgonda | నల్గొండ | 1,292 | 705 | 1,600 | 796 | 150 | 1,055 | 990 |
| Nellore | నెల్లూరు | 2,009 | 2,954 | 2,295 | 1,435 | 204 | 675 | - |
| Nizamabad | నిజామాబాద్ | 2,058 | 1,507 | 1,050 | 420 | 67 | 50 | - |
| Prakasam | ప్రకాశం | 4,597 | 959 | 1,585 | 5,805 | 505 | 2,283 | 3,150 |
| Rangareddy | రంగారెడ్డి | 670 | 514 | 2,650 | 17,190 | 985 | 12,080 | - |
| Srikakulam | శ్రీకాకుళం | 677 | 1,222 | 1,245 | 345 | 74 | 1,513 | - |
| Visakhapatnam | విశాఖపట్టణం | 2,893 | 1,844 | 3,865 | 1,755 | 811 | 915 | - |
| Vizianagaram | విజయనగరం | 2,104 | 410 | 2,350 | 464 | 159 | 312 | - |
| Warangal | వరంగల్ | 1,386 | 1,490 | 2,750 | 1,265 | 145 | 1,930 | 5,000 |
| West Godavari | పశ్చిమ గోదావరి | 4,304 | 872 | 5,140 | 3,929 | 334 | 1,155 | 950 |
| **Andhra Pradesh** | **ఆంధ్రప్రదేశ్** | **82,244** | **39,312** | **84,725** | **106,711** | **8,973** | **60,208** | **61,500** |
| | | *AVAHAN* | | *APSACS* | | | | |

కొన్ని గ్రూపులకు చెందిన వ్యక్తులకు ఇతర్ల కంటే హెచ్ఐవి సోకే ప్రమాదం ఎక్కువగా వుంటుంది. వ్యభిచార వృత్తిలో వున్నవారు (సి.ఎస్.డబ్ల్యు), స్వలింగ సంపర్కులు (ఎంఎస్ఎం) నరాల ద్వారా మాదక ద్రవ్యాలను ఎక్కించుకునేవారు (ఐవిడియు) అతి ప్రమాదకర ప్రవర్తనా సమూహాల కిందకు వస్తారు. అదే విధంగా ట్రక్కు డ్రైవర్లు, వలస కూలీలు, వీధి బాలలు, భవన నిర్మాణ కార్మికులు, సెక్స్ వర్కర్ల వద్దకు వెళ్ళేవారు వ్యాపింపజేసే సమూహాలు (బ్రిడ్జి గ్రూపులు) గా హెచ్ఐవి సోకే ప్రమాదంలో వుంటారు. ఈ సమూహాలను వారధులుగా పరిగణించడం జరుగుతుంది. ఎందుకంటే వీళ్ళు ఇంటి నుంచి దూరంగా ఎక్కువ కాలం గడుపుతూ సెక్స్ వర్కర్ల వద్దకు వెళ్తారు. ఎక్కువ మంది భాగస్వాములను కలిగివుంటారు లేదా నరాల ద్వారా ఎక్కించుకునే మాదక ద్రవ్యాలను ఒకే సూదితో కలసి వాడడం వంటి అవకాశాలు వీరికి ఎక్కువ. కాబట్టి వీరు వ్యాధిని సంక్రమింపజేసుకుని సాధారణ జనానికి వ్యాపింపజేస్తారు.

ఇలాంటి సమూహాలు ఎక్కడెక్కడ వున్నాయో గుర్తించి వారిని సత్వరమే చేరి నివారణ, సంరక్షణ, చికిత్స కార్యక్రమాలను వారికి సమర్థవంతంగా అందించే ఉద్దేశంతో ఎపిఎస్ఎసిఎస్ 2002లో ఈ సమూహాలను గుర్తించే కార్యక్రమాన్ని చేపట్టింది. అదనంగా సి.ఎస్.డబ్ల్యులు, ఎం.ఎస్.ఎం.ల సంఖ్య అంచనా 2003 మరియు 2004లో బి.ఎమ్.జి.ఎఫ్. వారు చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా అతి ప్రమాదకర ప్రవర్తన కలిగిన సమూహాలు, వారధుల్లా వ్యాధిని వ్యాపింపజేసే సమూహాలు ఎక్కడెక్కడ ఏ సంఖ్యలో వున్నారో పట్టికలో చూడవచ్చు.



HIV-AIDS Andhra-05.pmd 11 4/1/2006, 6:28 PM

The Andhra Pradesh BSS, conducted in 2004, measured HIV/AIDS-related knowledge and behaviour.

BSS data show that overall knowledge of consistent condom use as a way to prevent HIV is relatively high, although slum women (67 percent) and migrant laborers (75 percent) could benefit from additional education. Knowledge of mutual monogamy as a prevention method was lower among all groups.

In all groups, TV was the primary source from which people received HIV prevention messages. Newspapers and NGO workers were also frequently mentioned sources. Among CSWs and slum women, NGO workers and outreach programmes have made an obvious impact.

**Percent with Knowledge of HIV Prevention Methods
Andhra Pradesh, 2004**

హెచ్.ఐ.వి./ఎయిడ్స్ నివారణ పద్ధతుల గురించి అవగాహన ఉన్నవారి శాతం, ఆంధ్రప్రదేశ్, 2004




BSS 2004

**Percent Reporting Sources for HIV/AIDS Messages
Andhra Pradesh, 2004**

హెచ్.ఐ.వి./ఎయిడ్స్ సందేశాలను వివిధ సమాచార సాధనాల ద్వారా తెలుసుకున్నవారి శాతం, ఆంధ్రప్రదేశ్, 2004




BSS 2004

హెచ్.ఐ.వి./ఎయిడ్స్‌కు సంబంధించిన అవగాహన, ప్రవర్తనను అంచనావేసేందుకు 2004 వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ లో బి.ఎస్.ఎస్. నిర్వహింపబడింది.

అత్యంత ప్రమాదకర స్థితిలో వున్న సమూహాల వారు హెచ్.ఐ.వి./ఎయిడ్స్ నుంచి రక్షించుకునేందుకు సమగ్ర అవగాహన, నిరంతర కండోమ్ ఉపయోగం ఎలా తోడ్పడుతున్నాయో ఈ బి.ఎస్.ఎస్. వివరాలు స్పష్టం చేస్తున్నాయి. మురికి వాడల స్త్రీలు (67 శాతం మంది), వలస కూలీలు (75 శాతం మంది) ఇప్పటికే అదనపు జ్ఞానం వల్ల ప్రయోజనం పొందుతున్నారు. వ్యాధి నివారణకు పరస్పరం ఒకే భాగస్వామికి కట్టుబడి వుండాలనే అవగాహన అన్ని సమూహాల్లోనూ తక్కువగా వుంది.

అన్ని సమూహాలలోనూ హెచ్.ఐ.వి. నివారణా సందేశాలను ప్రధానంగా టీవీ నుంచి అందుకుంటున్నారు. వార్తా పత్రికలు, స్వచ్ఛంద సంస్థల (ఎన్.జీ.ఒ.) కార్యకర్తల ద్వారా కూడా కొంతవరకు ఈ సందేశాలను అందుతున్నట్లు తెలిసింది. సెక్స్ వర్కర్లు, మురికి వాడల్లో నివసించే స్త్రీలు మొదలైన వారిపై ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థల (ఎన్.జీ.ఒ.) కార్యకర్తలు, వస్తృత స్థాయి కార్యక్రమాలు విశేష ప్రభావం కనబరుస్తున్నాయి.

Information about where clients and sex workers meet and where clients are entertained can help organizations better target their interventions. Nearly half of CSWs reported meeting clients at bus stands, through a broker, or were approached directly by clients. Clients were most often entertained at lodges and hotels (60 percent), in vacant areas (50 percent), and in the client's home (41 percent).

More than one-third (36 percent) of CSWs surveyed reported entering the sex trade during their teen years. The average age of a woman entering the sex trade was 22 years. On average, CSWs served 3 paying clients on the last working day and 12 paying and 2 non-paying clients in the last week.

**Types of Locations Where CSWs Report Meeting Clients**
**Andhra Pradesh, 2004**

సెక్స్ వర్కర్లూ, విటులూ కలుసుకునే ప్రదేశాలు ఆంధ్రప్రదేశ్, 2004




**Types of Locations Where CSWs Report Entertaining Clients**
**Andhra Pradesh, 2004**

సెక్స్ వర్కర్లు విటులతో సెక్స్‌లో పాల్గొంటున్న ప్రదేశాలు ఆంధ్రప్రదేశ్, 2004




సెక్స్ వర్కర్లూ, విటులూ ఎక్కడ కలుసుకుంటారు, విటులతో సెక్స్‌లో పాల్గొనే స్థలాలు ఏవి అనే సమాచారం అందుబాటులో వుంటే నిర్దిష్ట లక్ష్యంతో కృషి చేసే అవకాశం వుంటుంది. దాదాపు సగం మంది సెక్స్ వర్కర్లు తమ విటులను బస్ స్టాండ్‌లలో, బ్రోకర్ల ద్వారా లేదా నేరుగా కలుసుకుంటూ వుంటారు. సెక్స్ వర్కర్లు తమ విటులతో లాడ్జీలూ, హోటళ్ళలో (60 శాతం), ఖాళీ స్థలాల్లో (50 శాతం), విటుల ఇళ్ళలో (41 శాతం) సెక్స్‌లో పాల్గొంటారు.

మూడింట ఒక వంతు కంటే ఎక్కువ మంది (36 శాతం) కమర్షియల్ సెక్స్ వర్కర్లు (సి.ఎస్.డబ్ల్యు.) అతి చిన్న వయసులోనే వ్యభిచార వృత్తిలో ప్రవేశిస్తున్నారని తేలింది. వ్యభిచార వృత్తిలో ప్రవేశిస్తున్న స్త్రీ సగటు వయస్సు 22 సంవత్సరాలు. సెక్స్ వర్కర్లు సగటున చివరి పని దినం నాడు ముగ్గురు డబ్బు చెల్లించే విటులతో, చివరి వారంలో 12 మంది డబ్బు చెల్లించే మరియు ఇద్దరు డబ్బు చెల్లించని విటులతో సెక్స్‌లో పాల్గొంటారు.

Consistent condom use by sex workers and their male clients is an important step to prevent the spread of HIV. Data from BSS-2, taken in 2004, show that 91 percent of male clients knew that consistent condom use was a way to prevent the spread of HIV, up from 69 percent in BSS-1. Among sex workers, the knowledge level also rose from 69 percent in 2001 to 84 percent in 2004.

There is often a gap between knowledge and behaviour. Simply knowing what to do is no guarantee that one will act accordingly. Among those CSWs surveyed, 62 percent in 2001 and 81 percent in 2004 reported that they used condoms each time they had sex. Between 2001 and 2004, there was a 50 percent increase among male clients of sex workers who reported consistent condom use.

**Percent of CSWs and Male Clients with Knowledge Regarding Consistent Use of Condoms to Prevent HIV, Andhra Pradesh, 2001, 2004**

హెచ్‌ఐవిని నిరోధించాలంటే ఎప్పుడూ కండోమ్‌ని వినియోగించాలి అన్న అవగాహన వున్న సెక్స్ వర్కర్ల, వారి వద్దకు వచ్చే పురుషుల శాతం ఆంధ్రప్రదేశ్, 2001, 2004




*BSS 2001, 2004*

**Percent of CSWs and Male Clients Reporting Consistent Condom Use Andhra Pradesh, 2001, 2004**

ప్రతిసారీ కండోమ్ ఉపయోగిస్తున్న సెక్స్ వర్కర్లు మరియు వారి దగ్గరకు వెళ్ళే పురుషుల శాతం, ఆంధ్రప్రదేశ్, 2001, 2004




*BSS 2001, 2004*

సెక్స్ వర్కర్లు మరియు వారి దగ్గరకు వెళ్ళే పురుషులలో ప్రతిసారీ కండోమ్‌ను ఉపయోగించాలి అనే అవగాహన హెచ్‌ఐవి వ్యాప్తిని అరికట్టడంలో ముఖ్యమైన అంశం. ఇలా ప్రతిసారీ కండోమ్‌ను ఉపయోగించడం ద్వారా హెచ్‌ఐవి వ్యాప్తిని అరికట్టవచ్చు అనే అవగాహన 2001లో సేకరించిన బి.ఎస్.ఎస్ ఒ మరియు 2004లో సేకరించిన బి.ఎస్.ఎస్ ఒఒ సమాచారాన్ని బట్టి 69 శాతం నుంచి 91 శాతంగా పెరిగినట్లు తెలుస్తుంది. సెక్స్ వర్కర్లలో కూడా ఈ అవగాహన 2001 లోని 69 శాతం నుంచి 2004 నాటికి 84 శాతానికి పెరిగింది.

అవగాహనకూ, ప్రవర్తనకూ మధ్య తరచూ కొంత అంతరం వుంటుంది. మామూలుగా ఏం చేయాలో తెలిసినంత మాత్రాన ఒక వ్యక్తి దాని ప్రకారం నడచుకుంటాడన్న నమ్మకం ఏమీ లేదు. ప్రతిసారీ కండోమ్ ఉపయోగించాలి అని తెలిసిన సెక్స్ వర్కర్లలో 2001లో 62 శాతం మంది సెక్స్‌లో పాల్గొన్నప్పుడల్లా కండోమ్‌ని వినియోస్తే 2004లో 81 శాతం వినియోగించారు మరియు 2001 నుంచి 2004 మధ్య కాలంలో సెక్స్ వర్కర్ల వద్దకు వచ్చే పురుషులలో ప్రతిసారీ కండోమ్ వినియోగించిన వారి సంఖ్య యాభై శాతం మేరకు పెరగడం ఆశాజనక పరిణామం.



HIV-AIDS Andhra-05.pmd 14 4/1/2006, 6:28 PM

Up to one third of those members of high-risk groups surveyed reported that they had at least one casual partner, i.e. non-regular, non-commercial, in the last 12 months. Often sexual encounters with casual partners were in addition to sex with regular partners and sex workers. Small percentages of each group who had sex with a casual partner in the last year reported using a condom each time. Migrant labourers, for example, reported using condoms consistently 9 percent of the time with casual partners. Although slum women were most likely to use condoms consistently with their casual partners, the figure (36 percent) is still low.

**Percent Having Sex with Casual Partners in the Last 12 Months, Andhra Pradesh, 2004**

గత 12 నెలల్లో తాత్కాలిక భాగస్వాములతో సెక్స్‌లో పాల్గొన్న వారి శాతం, ఆంధ్రప్రదేశ్, 2004




**Percent Using Condoms During Sex With Casual Partners in the Last 12 Months, Andhra Pradesh, 2004**

గత 12 నెలల్లో తాత్కాలిక భాగస్వాములతో సెక్స్‌లో పాల్గొన్నప్పుడు కండోమ్ ఉపయోగించిన వారి శాతం ఆంధ్రప్రదేశ్, 2004




సర్వే ప్రకారం మూడింట ఒక వంతు మందికి గత 12 నెలల్లో కనీసం ఒక తాత్కాలిక భాగస్వామితో సంబంధం వున్నట్టు తేలింది. జీవిత భాగస్వామితో, సెక్స్ వర్కర్లతో లైంగిక సంబంధాలు కలిగివుంటూనే వారు తాత్కాలిక భాగస్వాములతో కూడా తరచూ సెక్స్‌లో పాల్గొంటున్నారు. అతి తక్కువ శాతం మందే గత సంవత్సరం తాత్కాలిక భాగస్వాములతో సెక్స్‌లో పాల్గొన్నప్పుడల్లా కండోమ్ ఉపయోగించినట్టు తేలింది. ఉదాహరణకి వలస కూలీలలో 9 శాతం మంది మాత్రమే తాత్కాలిక భాగస్వాములతో సెక్స్‌లో పాల్గొన్నప్పుడల్లా కండోమ్ వాడారు. మురికి వాడల్లోని స్త్రీలు తమ తాత్కాలిక భాగస్వాములతో సెక్స్‌లో పాల్గొన్నప్పుడల్లా కండోమ్‌లు ఉపయోగిస్తున్నట్టు తేలినా వారి సంఖ్య (36 శాతం) ఇంకా తక్కువనే చెప్పాలి.



HIV-AIDS Andhra-05.pmd 15 4/1/2006, 6:28 PM

A sexually transmitted disease (STD) makes one more vulnerable to HIV due to the presence of sores, inflammation, and processes that stimulate replication of HIV. Having both a STD and HIV also makes one more infectious to others. According to BSS data, between 72 and 92 percent of those surveyed in high-risk groups had heard of STDs.

Those who reported a STD symptom were asked about treatment. Male clients of sex workers, MSM, truckers and helpers, and slum women most often sought treatment at a government facility. Male university students went to private facilities. A number of migrant labourers, male clients of sex workers, and truckers and helpers went to traditional healers for treatment. Such treatments are likely to be less effective than treatments offered at private and government facilities, which means that STDs may continue to spread and, if treated improperly, may become resistant to conventional treatment. Most troubling is the high percentage of migrant labourers, students, and slum women who sought no treatment.

**Percent Who Have Heard of a STD, Andhra Pradesh, 2004**

లైంగికంగా వ్యాపించే వ్యాధుల గురించి విన్నవారి శాతం, ఆంధ్రప్రదేశ్, 2004




*BSS 2004*

**Percent Who Sought STD Treatment, by Location, Andhra Pradesh, 2004**

వివిధ ఆరోగ్య కేంద్రాలలో లైంగిక వ్యాధికి చికిత్స పొందే వారి శాతం ఆంధ్రప్రదేశ్, 2004




*BSS 2004*

లైంగిక వ్యాధి వున్న వ్యక్తికి పుళ్ళు, మంట కారణంగా హెచ్ఐవి సోకే ప్రమాదం మరింత ఎక్కువగా వుంటుంది. లైంగిక వ్యాధి (ఎస్.టి.డి.), హెచ్ఐవి రెండూ వున్న వారు ఇతర్లకు వాటిని మరింత ఎక్కువగా కలుగజేస్తుంటారు. బి.ఎస్.ఎస్. వివరాల ప్రకారం సర్వే చేసిన అత్యధిక ప్రమాద స్థితిలో వుండే సమూహాలలో 72 నుంచి 92 శాతం మంది లైంగికంగా వ్యాపించే వ్యాధుల గురించి విన్నట్టు తేలింది.

లంగిక వ్యాధి లక్షణాలు కనిపించిన వారిలో చికిత్స వివరాల గురించి సమాచారం సేకరించడమైనది. సెక్స్ వర్కర్ల వద్దకు వచ్చే పురుషులు, స్వలింగ సంపర్కులు, డ్రైవర్లు, హెల్పర్లు, మురికి వాడల స్త్రీలు, తరచూ ప్రభుత్వ ఆసుపత్రులలో చికిత్స పొందారు. యూనివర్శిటీ విద్యార్థులు ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందారు. అనేక మంది వలస కూలీలు, డ్రైవర్లు, హెల్పర్లు, సాంప్రదాయ నాటు వైద్యుల వద్ద చికిత్స పొందారు. ఇలాంటి చికిత్సలు అంత సరి అయినవి కావు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులలో లభించే చికిత్సలా పనిచేయవు. లైంగిక వ్యాధులకు సరైన చికిత్స చేయించకపోతే అవి తరువాత వైధ్యం చేయడానికి వీలుపడకుండా తయారవుతాయి. వలస కూలీలు, విద్యార్థులు, మురికి వాడల స్త్రీలు అనేక మంది అసలు చికిత్స తీసుకోకపోవడం చాలా ఆందోళన కలిగించే అంశం.



HIV-AIDS Andhra-05.pmd 16 4/1/2006, 6:28 PM

HIV and other communicable diseases are often undiagnosed in India, which means that many people may have HIV and not realize it. This poses a significant danger to these individuals and their partners. Voluntary, confidential testing and counseling are key elements in preventing HIV.

Confidential HIV testing is important because of the discrimination often suffered by those with HIV. While the majority of those in high-risk groups felt that is was possible to obtain a confidential HIV test in their community, around 20 percent of each group did not know whether it would be possible. This suggests that education to decrease stigma and inform about testing, counseling, and treatment options could be improved. Additional measures could also be taken to guarantee confidentiality.

Among those surveyed, roughly half reported knowing someone with HIV or who had died of AIDS. Slightly more truckers and helpers, CSWs, and migrant labourers knew of someone infected with HIV or AIDS.

**Percent Who Believe It Is Possible to Obtain a Confidential HIV Test in Their Community, Andhra Pradesh, 2004**

తమ సమాజంలో రహస్యంగా హెచ్ఐవి పరీక్ష చేయించునే అవకాశం వుందని నమ్మే వారి శాతం ఆంధ్రప్రదేశ్, 2004




BSS 2004

**Percent Who Knew Someone Infected With HIV or Who Had Died of AIDS, Andhra Pradesh, 2004**

ఎవరో ఒక హెచ్ఐవి సోకిన లేదా ఎయిడ్స్‌తో మరణించిన వ్యక్తి తెలిసిన వారి శాతం ఆంధ్రప్రదేశ్, 2004




BSS 2004

హెచ్ఐవి మరియు ఇతర అంటు వ్యాధుల గుర్తించే సౌకర్యం భారత దేశంలో తక్కువగా లభిస్తుంది. అంటే చాలా మంది తమకు హెచ్ఐవి వున్నా ఆ విషయాన్ని గమనించరు. తత్ఫలితంగా ఆ వ్యక్తులకూ వారి జీవిత భాగస్వాములకూ ఎంతో ప్రమాదం వాటిల్లుతుంది. హెచ్ఐవిని నివారించడంలో స్వచ్ఛంద, గోప్యమైన పరీక్షలు, కౌన్సెలింగ్ కీలక పాత్ర వహిస్తాయి.

హెచ్.ఐ.వి.తో బాధపడే వారు సమాజంలో విచక్షణకు గురికాకుండా రక్షించడం కోసం గోప్యంగా నిర్వహించబడే హెచ్.ఐ.వి. పరీక్షా సేవలు ఎంతో అవసరం. తీవ్రమైన ప్రమాదకర స్థితిలో వున్న సమూహాలలో అత్యధికులకు తమ సమాజంలో గోప్యంగా హెచ్ఐవి పరీక్ష చేయించుకునే అవకాశం వుందని తెలిసినా ప్రతి సమూహంలో 20 శాతం మందికి అది సాధ్యమేనన్న సంగతి తెలియదు. దీనివల్ల సమాజంలో హెచ్.ఐ.వి.వారి పట్ల విచక్షణ తగ్గించడానికి పరీక్ష, కౌన్సెలింగ్, చికిత్సకు సంబంధించిన అవకాశాలు పెంపొందించవలసిన అవసరం ఎంతైనా ఉంది. అదనంగా గోప్యతకు హామీ వుండేలా చర్యలు తీసుకోవలసిన అవసరం కూడా ఉంది.

సర్వేలో పాల్గొన్న వారిలో దాదాపు సగం మందికి ఎవరో ఒక హెచ్ఐవి సోకిన లేదా ఎయిడ్స్‌తో చనిపోయిన వ్యక్తి తెలుసని స్పష్టమయింది. డ్రైవర్లు, హెల్పర్లు, సెక్స్ వర్కర్లు, వలస కూలీలు మొదలైన వారికి హెచ్ఐవి లేదా ఎయిడ్స్ వున్న వ్యక్తులు ఒకింత ఎక్కువగా తెలుసు.

In 2004-05 three antiretroviral treatment (ART) centres were established in Andhra Pradesh. They are Osmania General Hospital, Hyderabad; King George Hospital, Visakhapatnam; and Government General Hospital, Guntur. These centres provide free ART to HIV-positive patients. A total of 1,509 patients received ART through August, 2005.

HIV can be passed from mother to child during pregnancy, labour, delivery, or breastfeeding. The risk of parent to child infection can be greatly reduced through appropriate treatment.

At Prevention of Parent to Child Transmission (PPTCT) Centres, pregnant women are offered the opportunity to be tested for HIV. If found positive, they are given ART to prevent them from passing HIV to the fetus. In 2005, across Andhra Pradesh, 1.61 percent of pregnant women tested were HIV positive.

**ART Centres in Andhra Pradesh, 2004-05**

ఎ.ఆర్.టి. కేంద్రాలు, ఆంధ్రప్రదేశ్, 2004 - 05

| Centre | కేంద్రం | Patients registered<br>నమోదైన రోగులు | Number on ART<br>ఎ.ఆర్.టి. చికిత్స పొందువారు |
|---|---|---|---|
| Osmania General Hospital, Hyderabad | ఉస్మానియా జనరల్ హాస్పిటల్, హైదరాబాద్ | 5,079 | 829 |
| Government General Hospital, Guntur | గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, గుంటూరు | 1,870 | 432 |
| King George Hospital, Visakhapatnam | కింగ్ జార్జి హాస్పిటల్, విశాఖపట్టణం | 1,466 | 248 |
| TOTAL | మొత్తం | 8,415 | 1,509 |

*APSACS*

**Prevention of Parent to Child Transmission Centre Attendees, 2002-2005**

తల్లిదండ్రుల నుంచి బిడ్డలకు వ్యాధి వ్యాప్తిని నివారించే కేంద్రాలకు వచ్చినవారు, 2002 - 2005

| | Number of women tested for HIV in Andhra Pradesh<br>ఆంధ్రప్రదేశ్‌లో హెచ్ఐవి పరీక్ష జరిపిన స్త్రీల సంఖ్య | Number HIV-positive<br>హెచ్ఐవి సోకిన వారి సంఖ్య | Percent HIV-positive<br>హెచ్ఐవి వున్న వారి శాతం |
|---|---|---|---|
| 2002-03 | 82,920 | 2,091 | 2.52 |
| 2003-04 | 183,519 | 4,608 | 2.51 |
| 2004-05 | 215,339 | 4,060 | 1.89 |
| April 05-August 05 | 101,747 | 1,586 | 1.61 |

*APSACS*

ఆంధ్రప్రదేశ్‌లో 2004-05 సంవత్సరంలో మూడు యాంటీ రెట్రోవైరల్ ట్రీట్‌మెంట్ (ఎ.ఆర్.టి.) కేంద్రాలను నెలకొల్పడం జరిగింది. అవిః ఉస్మానియా జనరల్ హాస్పిటల్, హైదరాబాద్, కింగ్ జార్జి హాస్పిటల్, విశాఖపట్టణం, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, గుంటూరు. ఈ కంద్రాలలో హెచ్ఐవి సోకిన వ్యక్తులకు ఎ.ఆర్.టి. మందులను ఉచితంగా ఇస్తారు. ఆగస్టు 2005 నాటికి 1,509 మంది రోగులు ఎ.ఆర్.టి. చికిత్స పొందుతూ ఉన్నారు.

తల్లి నుంచి బిడ్డకు హెచ్ఐవి గర్భ సమయంలో, నొప్పులు, ప్రసవ సమయంలో లేదా రొమ్ముపాలు పట్టే సమయంలో సంక్రమించవచ్చు. సరైన చికిత్స ద్వారా తల్లిదండ్రుల నుంచి బిడ్డలకు హెచ్ఐవి సోకే ప్రమాదాన్ని చాలావరకు తగ్గించవచ్చు.

తల్లిదండ్రుల నుంచి బిడ్డలకు వ్యాధి వ్యాప్తిని నివారించే కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకు హెచ్ఐవి పరీక్షలు నిర్వహించే సౌకర్యం కల్పించబడింది. వారికి హెచ్ఐవి వున్నట్టు తేలితే వారి నుంచి గర్భంలోని బిడ్డకు వ్యాధి సంక్రమించకుండా ఎ.ఆర్.టి మందులు ఇస్తారు. ఆంధ్రప్రదేశ్ అంతటా 2005 లో నిర్వహించిన పరీక్షలలో 1.61 శాతం మంది గర్భిణీ స్త్రీలకు హెచ్ఐవి వున్నట్టు తేలింది.

The Andhra Pradesh State AIDS Control Society (APSACS) was established in 1998 as a registered society. In keeping with the overall vision of NACO, APSACS works to reduce the spread of HIV infection in Andhra Pradesh and to strengthen the state's capacity to respond to HIV/AIDS. To achieve this, APSACS has adopted a multi-sectoral, multi-pronged approach.

APSACS' activities and programmes include:

- Targeted interventions
- STD care and counseling
- Condom promotion
- Information, Education, & Communication (IEC) Programmes
- Blood safety
- Voluntary Counseling and Testing Centres (VCTC)
- Prevention of Parent to Child Transmission Centres (PPTCTC)
- Youth, school, and college AIDS education programmes
- HIV/AIDS awareness for women and adolescent girls
- Training of police
- Workplace interventions
- Training of medical and paramedical personnel
- Care and support centres (CSC)
- People living with HIV/AIDS (PLWHA) networks
- Antiretroviral (ARV) treatment centres

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణా సంఘం 1998లో రిజిస్టర్డ్ సంఘంగా నెలకొల్పబడింది. జాతీయ ఎయిడ్స్ నియంత్రణా సంస్థ (ఎన్.ఎ.సి.ఒ.) సమగ్ర దృక్పథాన్ని దృష్టిలో పెట్టుకుని ఎ.పి.ఎస్.ఎ.సి.ఎస్. ఆంధ్రప్రదేశ్‌లో హెచ్ఐవి వ్యాప్తిని తగ్గించేందుకు, హెచ్ఐవి/ఎయిడ్స్ పట్ల రాష్ట్ర ప్రతిస్పందన సామర్థ్యాన్ని పెంచేందుకు కృషి చేస్తోంది. ఈ లక్ష్య సాధనకు గాను ఎ.పి.ఎస్.ఎ.సి.ఎస్. బహు విధ, బహుముఖ కార్యక్రమాలను, చర్యలను అనుసరిస్తోంది.

ఎ.పి.ఎస్.ఎ.సి.ఎస్.చేపట్టిన కార్యక్రమాలలో ముఖ్యమైనవి..

- నిర్ణీత లక్ష్యంతో కూడిన చర్యలు
- లైంగిక వ్యాధుల చికిత్స, కౌన్సెలింగ్
- కండోమ్ ప్రచారం
- సమాచారం, విద్య, కమ్యూనికేషన్ (ఐఇసి) కార్యక్రమాలు
- రక్త సురక్షణ
- స్వచ్ఛంద కౌన్సెలింగ్ మరియు రహస్య పరీక్షా కేంద్రాలు (విసిటిసి)
- తల్లిదండ్రుల నుంచి పిల్లలకు హెచ్.ఐ.వి. వ్యాప్తి నివారణ కేంద్రాలు (పిపిటిసిటి)
- యువతలో పాఠశాలల్లో, కళాశాలల్లో హెచ్.ఐ.వి./ఎయిడ్స్ అవగాహనా
- కార్యక్రమాలు
- స్త్రీలకు, యుక్తవయసు బాలికలకు హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పట్ల అవగాహన
- పోలీసు సిబ్బందికి హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై శిక్షణ
- పనిస్థలాల్లో హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పట్ల అవగాహన చర్యలు
- వైద్య, ఉపవైద్య సిబ్బందికి హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై శిక్షణ
- సంరక్షణ, సహకార కేంద్రాలు
- హెచ్ఐవి/ఎయిడ్స్‌తో జీవిస్తున్న వారితో ( రాఐఅ) నెట్‌వర్క్‌లు.
- యాంటీ రెట్రోవైరల్ చికిత్స కేంద్రాలు (ఎ.ఆర్.వి.)

**Number of APSACS Facilities, by District, 2005** **జిల్లావారీగా ఎ.పి.ఎస్.ఎ.సి.ఎస్. సేవా కేంద్రాలు, 2005**



In July 2005, APSACS launched an intensive, month-long AIDS Awareness and Sustained Holistic Action (AASHA) Campaign. AASHA forcused on promoting AIDS awareness, strengthening service delivery, and increasing demand for HIV/AIDS-related services by engaging all sectors of society, from government agencies to individuals and families. The main goal of the campaign was to deliver prevention messages to every home in Andhra Pradesh.

AASHA Highlights:

- Special gram sabhas were held in 34,000 villages, reaching 11 million people.
- More than 1,200 HIV+ participants
- Intensive television and radio campaigns were launched.
- Over 9,000 folk performances in tribal areas.
- 100 new VCTCs and 56 new PPTCTCs were opened.
- 43,000 new condom depots.
- 12 new orphans' homes were established.
- More than 12,300 peoples' representatives attended the AASHA gram sabhas.
- More than 200 MLAs including the Honourable Chief Minister, 10 Honourable Ministers, 30 Honourable MPs participated.




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణా సంఘం (ఎ.పి.ఎస్.ఎ.సి.ఎస్.) జులై, 2005లో నెల రోజుల పాటు ఎయిడ్స్ అవేర్‌నెస్ అండ్ సస్టెయిన్డ్ హోలిస్టిక్ యాక్షన్- ఆఆాఐఆ (ఉమ్మడి ప్రయత్నానికి ఉద్యమ రూపం) అనే విస్తృత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించింది. ఎయిడ్స్ పట్ల అవగాహనను పెంచడం, సేవల అందుబాటును పటిష్టం చేయడం, సమాజంలోని అన్ని రంగాలను భాగస్వాములను చేసి హెచ్ఐవి/ఎయిడ్స్ సేవలను పెంపొందించడం, ప్రభుత్వ సంస్థలు మొదలుకుని వ్యక్తులు, కుటుంబాల వరకు అందరూ ఈ కార్యక్రమంలో పాలుపంచుకునేలా చేయడం ఆశ లక్ష్యం. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి ఇంటికి హెచ్ఐవి నివారణా సందేశాలను చేర్చడమే ఈ ప్రచార ప్రధానోద్దేశం.

'ఆశ' ముఖ్యాంశాలు:

- 34,000 గ్రామాల్లో ప్రత్యేక గ్రామ సభల నిర్వహణ. 11 మిలియన్ల ప్రజలు సభలకు హాజరు.
- 1200కు పైగా హెచ్ఐవి పాజిటివ్ వక్తలు. విస్తృత టీవి, రేడియో ప్రచారాలు.
- ఆదివాసీ ప్రాంతాలలో 9,000కు పైగా జానపద ప్రదర్శనలు.
- 100 కొత్త విసిటిసిలు, 50 కొత్త పిపిటిసిటిలు ప్రారంభం.
- 43,000 కొత్త కండోమ్ డిపోల ఏర్పాటు.
- 12 కొత్త అనాధ శరణాలయాల స్థాపన.
- 'ఆశ' గ్రామ సభల్లో 12,300కు పైగా ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.
- ఆశ కార్యక్రమంలో గౌరవ ముఖ్యమంత్రి, 10 మంది గౌరవ మంత్రివర్యులు, 30 మంది గౌరవ పార్లమెంట్ సభ్యులతో పాటు 200 మందికి పైగా గౌరవ శాసన సభ్యులు పాల్గొన్నారు.



HIV-AIDS Andhra-05.pmd 20 4/1/2006, 6:28 PM

APSACS carries out targeted interventions to reach both high and low-risk behaviour groups. In 2004, nearly 1 million high-risk and bridge populations were covered through targeted interventions for slum dwellers, truckers, CSWs, street children, migrant labourers, MSM, transgendered persons, and prisoners. APSACS partners with more than 108 NGOs to implement these interventions. The AVAHAN programme of the Bill & Melinda Gates Foundation (BMGF) also supports 60 CSW interventions, 28 with MSM, and 3 with truckers, reaching nearly 150,000 people.

To reach lower-risk groups, APSACS uses IEC programmes, including print and electronic media awareness campaigns featuring film stars, politicians, and professional athletes. APSACS also sponsors folk and street theatre productions in high prevalence districts; erects hoardings in prime places around cities and in rural areas; and organizes community awareness events such the AIDS Walk for Life, which reached 157,000 people; and an youth AIDS prevention education programme for over 13 lakh students in ninth and tenth grade in over 11,400 schools across Andhra Pradesh.

**Number of Targeted Interventions of APSACS and AVAHAN for High-risk Groups, Andhra Pradesh, 2004**

అత్యధిక ప్రమాదకర స్థితిలోని సమూహాలకు ఎ.పి.ఎస్.ఎ.సి.ఎస్. మరియు ఆవాహన్ అందించిన నిర్ణీత లక్ష్యంతో కూడిన కార్యక్రమాల సంఖ్య, ఆంధ్రప్రదేశ్ 2004




**Populations Reached through Targeted Interventions of APSACS and AVAHAN, Andhra Pradesh, 2004**

ఎ.పి.ఎస్.ఎ.సి.ఎస్. మరియు ఆవాహన్ ప్రాజెక్టు క్రింద నిర్ణీత లక్ష్యంతో కూడిన కార్యక్రమాలు అందిన జనాభా, 2004




అతి ప్రమాదకర, తక్కువ ప్రమాదకర ప్రవర్తన కలిగిన ఉభయ సమూహాలకు చేరువై నిర్ణీత లక్ష్యంతో కూడిన కార్యక్రమాలను అమలు పరిచేందుకు ఎ.పి.ఎస్.ఎ.సి.ఎస్. కృషి చేస్తోంది. 2004 సంవత్సరంలో దాదాపు 1 మిలియన్ అతి ప్రమాదకర స్థితిలోని జనానికి అంటే మురికి వాడల్లో నివసించేవారు, వాహన డ్రైవర్లు, సెక్స్ వర్కర్లు, వీధి బాలలు, వలస కూలీలు, స్వలింగ సంపర్కులు, హిజడాలు, ఖైదీలు మొదలైన వారికి ఈ నిర్ణీత లక్ష్యంతో కూడిన కార్యక్రమాలు అమలు పరచింది. ఎ.పి.ఎస్.ఎ.సి.ఎస్. తన 108కి పైగా వున్న ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థల (ఎన్.జి.ఒ.) భాగస్వాములతో కలసి ఈ కార్యక్రమాలను అమలుపరుస్తోంది. బిల్ అండ్ మిలిండా గేట్స్ ఫౌండేషన్ వారి ఆవాహన్ కార్యక్రమంలో 60 సెక్స్ వర్కర్లకు, 28 స్వలింగ సంపర్కులకు మరియు 3 ట్రక్కర్లకు మొత్తం 150,000 మందిని చేరేలా నిర్ణీత లక్ష్యంతో కూడిన కార్య క్రమాలు అమలు పరుస్తున్నారు.

తక్కువ ప్రమాదం వుండే సమూహాలను చేరుకునేందుకు ఎ.పి.ఎస్.ఎ.సి.ఎస్. చాలావరకు ఐ.ఇ.సి. కార్యక్రమాలను అనుసరిస్తోంది. ఇందులో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా (పత్రికలు, రేడియో, టీవీల ద్వారా) సినీతారలు, రాజకీయ నాయకులు, సుప్రసిద్ధ క్రీడాకారులతో సందేశాల ప్రచారం వుంటుంది. వ్యాధి వ్యాప్తి ఎక్కువగా వున్న జిల్లాల్లో జానపద కళలు, వీధి నాటకాల ద్వారా కూడా ప్రచారాన్ని చేపట్టడం జరుగుతోంది. నగరాల్లోని ముఖ్య కూడళ్ళలో, గ్రామీణ ప్రాంతాలలో హోర్డింగులను ఏర్పాటు చేయడం, జీవనం కోసం ఎయిడ్స్ నడక వంటి సామాజిక చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఇందులో 157,000 మంది పాల్గొన్నారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ అంతటా 11,400 పాఠశాలల్లో తొమ్మిదవ, పదవ తరగతి చదివే 13 లక్షల మందికి పైగా విద్యార్థులకు ఎయిడ్స్ నివారణ, అవగాహన కార్యక్రమాలను అందించడం జరిగింది.

The campaign against HIV requires sustained effort on the part of many organizations. As one of the hardest hit states in India, Andhra Pradesh has a number of NGOs working to stem the tide the infection.

BMGF's AVAHAN programme supports prevention interventions for saturated coverage of CSWs and MSM in Andhra Pradesh through the Hindustan Latex Family Planning and Promotion Trust and the International HIV/AIDS Alliance. AVAHAN also supports three interventions for truckers through the Transport Corporation of India Foundation.

AVAHAN has a number of other partners to support state's response to HIV/AIDS including Population Services International for STD treatment of male clients and condom social marketing, The Future's Group for essential advocacy, the Heroes Project for celebrity and mass-media advocacy, and the Center for Advocacy and Research for media advocacy.



హెచ్ఐవీకి వ్యతిరేకంగా సాగించే పోరాటంలో అన్ని సంస్థల నిరంతర కృషి చాలా అవసరం. భారతదేశంలోని ఈ సమస్య అత్యంత తీవ్రంగా వున్న రాష్ట్రాల్లో ఒకటైన ఆంధ్రప్రదేశ్‌లో అనేక ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలు ఈ వ్యాధిని అరికట్టేందుకు కృషి చేస్తున్నాయి.

ఆంధ్రప్రదేశ్‌లోని సెక్స్ వర్కర్లలో, వాహన డ్రైవర్లు, హెల్పర్లలో హెచ్ఐవి వ్యాప్తిని పూర్తిగా నివారించేందుకు, నియంత్రించేందుకుగాను బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్ (బి.ఎం.జి.ఎఫ్) మద్దతును అందిస్తోంది. వాటిని హిందుస్థాన్ లేటెక్స్ ఫామిలీ ప్లానింగ్ ప్రమోషన్ ట్రస్ట్, ఇంటర్నేషనల్ హెచ్ఐవి/ఎయిడ్స్ అలయెన్స్, ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సంస్థలు అమలుపరుస్తున్నాయి.

ఆంధ్ర రాష్ట్రంలో హెచ్ఐవి ఎయిడ్స్ కార్యక్రమాలకు మద్దతుగా ఆవాహన్ వారు అనేక ఇతర భాగస్వాములతో కలిసి పనిచేస్తున్నారు. సెక్స్ వర్కర్ల వద్దకు వెళ్ళేవారికి లైంగిక వ్యాధుల చికిత్సకొరకు, కండోమ్‌ల అమ్మకాలకై 'పాపులేషన్ సర్వీసెస్ ఇంటర్నేషనల్' వారితో మరియు ది ఎసెన్షియల్ అడ్వొకెసీ, ద హీరోస్ ప్రాజెక్ట్, మాస్‌మీడియాలకై ఫ్యూచర్స్ గ్రూపు మరియు సెంటర్ ఫర్ అడ్వొకసీ అండ్ మీడియా రిసెర్చ్ వారి సహకారంతో పనిచేస్తుంది.



HIV-AIDS Andhra-05.pmd 22 4/1/2006, 6:28 PM

The United Nations Children's Fund (UNICEF) supports 37 PPTCT centres in AP, 14 in medical colleges and 23 in district hospitals. As part of the AASHA Campaign, UNICEF sponsored a campaign on self-expression to encourage children to freely express themselves on HIV/AIDS and related topics and break the taboo of talking about safe sex. Under this part of AASHA, 46,000 high school students from 23 districts participated in various competitions aimed at generating awareness on HIV/AIDS.

With $18.2 million from the Global Fund to Fight AIDS, Tuberculosis, and Malaria, the Population Foundation of India is implementing a project focused on care and support to people living with HIV/AIDS. In partnership with the Indian Network for People Living with HIV/AIDS (INP+), the Freedom Foundation, EngenderHealth, and the Confederation of Indian Industry, the project focuses on the six high prevalence states in India, including Andhra Pradesh.

Funded by the Centers for Disease Control and Prevention (CDC), USA, the Global AIDS Program (GAP) helps resource-constrained countries prevent HIV; improve treatment, care, and support for people living with HIV; and build capacity to address the pandemic. GAP India provides technical assistance to APSACS, participated in the national rollout of ARVs, and helped to expand community care programs in one of the high prevalence districts.

The Catholic Health Association of India (CHAI) runs 3,100 healthcare institutions across India, 315 of which are in Andhra Pradesh. In collaboration with APSACS, CHAI established drop-in and counseling centres which provide comprehensive medical, psychological, and social support to those with HIV. CHAI also organizes HIV education trainings.

The Trucker's Project is funded by US Agency for International Development and the United Nations Development Programme through Family Health International and UNAIDS. It focuses on truck and long-distance bus drivers and commercial sex workers along major motorways, including those in the state. The main focus is on prevention and improving the socio-economic conditions of truck drivers.

ఆంధ్రప్రదేశ్‌లో 37 పిపిటిసిటి కేంద్రాలకు ఐక్యరాజ్య సమితి బాలల నిధి (యునిసెఫ్) మద్దతును అందిస్తోంది. వాటిలో 14 కేంద్రాలు వైద్య కళాశాలల్లో, 23 కేంద్రాలు జిల్లా ఆసుపత్రులలో వున్నాయి. ఆశ ప్రచారంలో భాగంగా పిల్లలు హెచ్‌ఐవి/ఎయిడ్స్ సంబంధిత అంశాలపై తమ భావాలను స్వేచ్ఛగా వెళ్ళడించడాన్ని ప్రోత్సహించేందుకు, సురక్షిత సెక్స్ గురించి మాట్లాడడం తప్పన్న భావనను తొలగించేందుకు ఒక ప్రచార కార్యక్రమాన్ని యునిసెఫ్ స్పాన్సర్ చేసింది. ఈ ఆశ కార్యక్రమంలో హెచ్‌ఐవి/ఎయిడ్స్ అవగాహనను పెంపొందించేందుకు ఉద్దేశించిన వివిధ పోటీల్లో 23 జిల్లాలకు చెందిన 46,000 మంది ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఎయిడ్స్, క్షయ, మలేరియాలపై పోరాడేందుకు గ్లోబల్ ఫండ్ అందిస్తున్న 18.2 మిలియన్ డాలర్ల సహాయంతో పాపులేషన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా నివారణ, చికిత్స, ఎఆర్‌వి మందుల అందుబాటు అంశాలను అమలు పరుస్తోంది. ఈ ప్రాజెక్టు ఇండియన్ నెట్‌వర్క్ ఆఫ్ పీపుల్ లివింగ్ విత్ హెచ్‌ఐవి (ఐ.ఎన్.పి.+),ఫ్రీడమ్ ఫౌండేషన్, ఎన్‌డెంజర్డ్ హెల్త్, కాన్‌ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ వారి భాగస్వామ్యంతో ఆంధ్రప్రదేశ్‌తో సహా హెచ్‌ఐవి వ్యాప్తి తీవ్రంగా వున్న ఆరు రాష్ట్రాలపై దృష్టిని కేంద్రీకరించింది.

సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (సిడిసి), యుఎస్ఎ నిధులతో గ్లోబల్ ఎయిడ్స్ ప్రోగ్రాం (జిఎపి) హెచ్‌ఐవి నివారణకు వనరుల కొరతను ఎదుర్కొంటున్న దేశాలకు ఈ సమస్యను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించేందుకు, చికిత్స, సంరక్షణ, హెచ్‌ఐవి బాధితులకు చేయూత అందించేందుకు సహాయం చేస్తోంది. గ్యాప్ ఇండియా (జిఎపి) సంస్థ ఎ.పి.ఎస్.ఎ.సి.ఎస్. కు సాంకేతిక సహాయం అందస్తోంది. ఈ సంఘం నేషనల్ రోల్ అవుట్ ఆఫ్ ఎ.ఆర్.వి.లో పాల్గొంది. వ్యాధి వ్యాప్తి అత్యధిక స్థాయిలో వున్న ఒక జిల్లాలో సమాజ సంరక్షణ కార్యక్రమాల విస్తరణకు కూడా సహాయం అందించింది.

కేథలిక్ హెల్త్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సి.హెచ్.ఎ.ఐ) 3,100 ఆరోగ్య సంస్థలను దేశమంతటా స్థాపించారు. వాటిలో 315 ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయి. ఈఐఆఒ,ఆాఆఈా సహకారంతో హెచ్.ఐ.వి ఉన్నవారికి సమగ్ర ఆరోగ్య, సామాజిక, మానసిక సేవలు అందించడం కోసం డ్రాప్ ఇన్ మరియు కౌన్సిలింగ్ సెంటర్లను స్థాపించింది. హెచ్.ఐ.వి. అవగాహన కార్యక్రమాలను కూడా వీరు నిర్వహిస్తారు.

యు.ఎస్.ఏజన్సీ ఫర్ ఇంటర్నేషనల్ డవలప్‌మెంట్ మరియు యునైటెడ్ నేషన్స్ డవలప్‌మెంట్ ప్రోగ్రామ్ వారు ఫ్యామిలీ హెల్త్ ఇంటర్‌నేషనల్ మరియు యు.ఎన్.ఎ.ఐ.డి.ఎస్. వారి ద్వారా ట్రక్కర్స్ ప్రాజెక్టు కు నిధులు అందిస్తున్నారు. ట్రక్కు డ్రైవర్లలో హెచ్.ఐ.వి. నివారణ మరియు వారి సమాజిక, ఆర్థిక అభ్యున్నతి ఈ ప్రాజెక్టు ప్రధానోద్దేశ్యం.

Countering HIV/AIDS in Andhra Pradesh requires a concerted and multi-pronged approach, such as those adopted by APSACS, AVAHAN, and their partners. There are many challenges, but there is also a strong commitment by the government and NGOs to respond to the pandemic. Universal knowledge of the threat of HIV and consistent condom use by those who have casual partners or visit sex workers are imperative.  Testing and proper treatment of sexually transmitted diseases are also keys to prevention. Confidential testing and counseling services must be made available to all, as well as education to inform people of their importance and availability. Education to reduce stigma and discrimination against those with HIV is also necessary. Success in these elements will greatly reduce HIV in Andhra Pradesh.



ఆాఆఈా, ఆుఆఐఆఃవారి భాగస్వాములతో హెచ్.ఐ.వి. ఎయిడ్స్ సమస్యను ఎదుర్కొనడానికి బహువిధ మరియు బహుముఖ చర్యలను చేపట్టింది.  ఈ సమస్యను ప్రభుత్వము మరియు ప్రభుత్వేతర సంస్థలు చిత్తశుద్ధితో రూపుమాపడానికి ప్రయత్నించినప్పటికీ ఎన్నో సవాళ్ళను ఎదుర్కోవలసి వస్తుంది.  సెక్స్ వర్కర్ల వద్దకు వెళ్ళే వారికి, తాత్కాలిక భాగస్వాములకు  సంపూర్ణ అవగాహన మరియు తప్పని సరిగా కాండోమ్ ఉపయోగించడం ఈ సమస్యను ఎదుర్కోవడంలో ఎంతో అవసరం. లైంగిక వ్యాధులకు సరైన చికిత్స కౌన్సిలింగ్ మరియు పరీక్షా సేవలు హెచ్.ఐ.వి. నివారణలో కీలక అంశాలు. గోప్యంగా ఉంచబడే హెచ్.ఐ.వి. పరీక్షా మరియు కౌన్సిలింగ్ సేవలు వాటికి సంబంధించిన సమాచారం వాటి ప్రాముఖ్యత ప్రజలకు తెలియజేయవలసిన అవసరం ఎంతైన ఉంది. అంతేకాక  సమాజంలో హెచ్.ఐ.వి. వారి పట్ల వివక్షత తగ్గించేందుకు అవసరమైన శిక్షణ అందించడం కూడా  ఎంతో ముఖ్యం. ఈ కార్యక్రమాలన్నింటిని సమర్ధవంతంగా నిర్వహించడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో హెచ్.ఐ.వి. నివారణ సాధ్యపడుతుంది.